క్లుప్తంగా

ఘనంగా గణపతి హోమం



గణపతి హోమం చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న ధర్మశాస్తా ఆలయంలో గణపతి హోమం బుధవారం జరిగింది. ముందుగా అయ్యప్పస్వామికి అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం స్వామిని అలంకరించారు. కార్యక్రమంలో అయ్య ప్పలు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు దేవరకొండ శంకరనారాయణశర్మ ఆధ్వర్యంలో స్వామికి పాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు.

కొండలరావుకు రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు



తాతా కొండలరావు

ఎచ్చెర్ల క్యాంపస్: విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకుడు తాతా కొండలరావు రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు. 2023 ఏడాదిలో పరిశోధన రంగంలో చేసిన కృషికి కేరళకు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ రీసెర్చర్స్ సంస్థ ఈ అవార్డును ప్రకటించింది. 15 ఏళ్ల నుంచి నానో టెక్నాలజీపై పలు పరిశోధనలు చేశారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు సందర్శించి పలు పేపర్ ప్రజెంటేషన్లు ఇచ్చారు. అంతర్జాతీయ జనరల్స్‌లో పలు పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయి. కొండలరావుకు పలువురు అభినందించారు.

నేడు గురజాడ 108వ వర్ధంతి సభ

శ్రీకాకుళం కల్చరల్: మహాకవి గురజాడ 108వ వర్ధంతి సభను గురువారం సాయంత్రం జిల్లా కేంద్ర గ్రంథాలయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు సాహితీ స్రవంతి కన్వీనర్ కేతవరపు శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సభలో గురజాడలో ముడిపడిన వివిధ అంశాలపై సంక్షిప్త ప్రసంగాలు ఉంటాయన్నారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. సాహితీ అభిమానులంతా సభకు హాజరు కావాలని కోరారు.

ఆడుదాం ఆంధ్రా కిట్లు పంపిణీ



కిట్లు అందజేస్తున్న సాయికుమార్

రణస్థలం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా కిట్లను గ్రామ సచివాలయాలకు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లు దాటినవారంతా గ్రామ వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, 1902కి ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల స్పెషల్ అధికారి బి.దుర్గారావు, ఈఓపీఆర్డీ ప్రభాకర్‌రావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి మైలపల్లి కామరాజు, ఎఫ్ఎస్‌సీఎస్ అధ్యక్షుడు కిల్లారి రమణ, నాయకులు మహంతి సత్యనారాయణ, కెల్ల రమణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి



చెరువులో చేపపిల్లలను విడిచిపెడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: మత్స్యయోజన పథకంలో భాగంగా ఎస్ఎంపురం పెద్ద చెరువులో రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి బుధవారం చేపపిల్లలను విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ సంప్రదాయ మత్స్యకారులైన అగ్నికుల క్షత్రియ మత్స్యకారులను పోత్సహిస్తూ జగనన్న ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఎచ్చెర్ల మండలంలోని బుడగట్లపాలెంలో జెట్టి ఏర్పాటు చేస్తుందన్నారు. ఉపాధి కోసం వలసలు వెళ్లాల్సిన పని ఉండదన్నారు. స్థానిక సర్పంచ్ కోన సూర్యారావు, ఎంపీటీసీలు కంతలి ఈశ్వరరావు, కూన అప్పారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతింటి సత్యనారాయణ, మత్స్యకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



రణస్థలం: సంక్షేమ పథకాల వివరాలను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల ఇళ్లల్లో సంక్షేమ వెలుగులు కనిపిస్తున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని అర్జునవలస గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామానికి చేకూరిన సంక్షేమ పథకాల జాబితాను ప్రదర్శించారు. సీఎం జగనన్న పాలనలో నేరుగా లబ్ధిదారులకే అకౌంట్‌లోనే సంక్షేమ పథకాల లబ్ధి అందించడం దేశ చరిత్రలో ప్రథమమని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షులు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, అర్జునవలస సర్పంచ్ మీసాల రామునాయుడు, వైస్ సర్పంచ్ రామిశెట్టి మహేష్, గ్రామ నాయకులు ఉత్తరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: లావేరు మండలం చిన్నమురపాక గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నానరాజీనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు చిరుపురుపు రాంబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: లావేరు మండలం చిన్నమురపాకలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: మండలంలోని డీఆర్‌వలస గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ కె.శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కుమరాపు రమేష్‌నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు, పార్టీ నాయకులు కుమరాపు శ్రీనివాసరావు, కుమరాపు సన్యాసిప్పలనాయుడు, మీసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



జి.సిగడాం: డీఆర్‌వలసలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

సంక్షేమంలో కొత్త ఒరవడి

గార: సంక్షేమంలో ప్రభుత్వం కొత్త ఒరవడి తీసుకువచ్చిందని కొర్లాం సర్పంచ్ పీస శ్రీహరిరావు అన్నారు. కళింగపట్నం సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఇంటికి పథకాలు పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. కుల, మత, ప్రాంతమే భేదం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఇటువంటి ప్రభుత్వం ఏర్పడలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం వల్లనే అవినీతి రహిత పాలన జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రామకోటి స్తంభం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవ రమణయ్య, సర్పంచ్ టి.అప్పలరాజు, అరవల రామకృష్ణ, బి.ఎర్రన్న, గొల్లంగి వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ పి.శ్రీనివాసరావు, రమణ, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.



గార: సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంక్షేమ సారథికి పట్టం కడదాం

శ్రీకాకుళం రూరల్: సంక్షేమ సారథి, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా ఉంటూ పట్టం కడదామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు కోరారు. కళ్లేపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను వర్తింపజేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో ధర్మాన ప్రసాదరావు చేసిన అభివృద్ధి గతంలో ఏ ప్రభుత్వ హయాంలో జరగలేదన్నారు. టీడీపీ నేతలు దాచుకోవడం, దోచుకోవడమే తప్ప వారికి అభివృద్ధి ఏమిటో తెలియదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, స్థానిక సర్పంచ్ గంగు నరేంద్రకుమార్, మూకళ్ల జయానంద్, ఎంపీడీవో, ఈవోపీఆర్డీ పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

సంక్షేమ అజెండా..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సంక్షేమమే వైఎస్సార్‌సీపీ జెండా అజెండా అని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని 19, 20వ డివిజన్ ఇన్‌చార్జి మండవిల్లి రవి ఆధ్వర్యంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడు రోడ్ల కూడలి సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ డివిజన్‌లో ఎనిమి నెలల్లో రూ 24.52 కోట్లు సంక్షేమ పథకాల రూపేణా అందించారన్నారు. కార్యక్రమంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు అంధవరపు సంతోష్, గుమ్మ నగేష్, భైరి మురళి, ఖాన్, అంధవరపు రమేష్, వలంటీర్లు ఉన్నారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పార్టీ జెండాను ఎగురవేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

సంస్కృతి, వారసత్వ సంపదపై అవగాహన

గార: భారతీయ సంస్కృతి, వారసత్వ సంపదపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పర్యాటకశాఖాధికారి నడిమింటి నారాయణరావు అన్నారు. కళింగపట్నంలోని కోకా వారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువ టూరిజం క్లబ్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యాటక ప్రదేశాలు బహుళ ప్రచారాన్ని కల్పించేందుకు, పరిశుభ్రత, వివిధ కార్యక్రమాలు నిర్వహించుటకు క్లబ్‌లు ఉపయోగపడతాయన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలు, మొక్కల సంరక్షణతో చేకూరే లాభాలను విద్యార్థులు వివరించారు. మన పండుగలు, జాతరలు, కళారూపాలపై యువత భావితరాలకు తెలియజేసేందుకు డాక్యుమెంట్ తీయాలన్నారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఇందిర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణరావు

వేతనదారులు స్వయం సమృద్ధి సాధించాలి

రణస్థలం: ఉపాధి హామీ వేతనదారులు చెరువు పనులతో పాటు స్వయం సమృద్ధి సాధించేలా ఆలోచించాలని పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ అశోక్ కుమార్ అన్నారు. మండలంలోని పతివాడపాలెం, కోష్ట గ్రామాల్లోని మొక్కలు పెంపకం, ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వేతనదరులతో మాట్లాడుతూ వెలుగు పథకం నుంచి ఇస్తున్న రుణాలతో ఆవులు, మేకలు, గొర్రెలు పెంచి ఉపాధిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కోష్ట గ్రామ పంచాయతీలో కొబ్బరి మొక్కలను పరిశీలించారు. కొబ్బరిలో అంతర పంటలు పండించుకోవాలని, ఇందుకు ప్రభుత్వ అన్ని విధాలా సహాయం అందిస్తుందన్నారు. ఉపాధి వేతనదారులు 100 రోజుల పని చేస్తే.. ఆ కుటుంబాల్లో 10వ తరగతి, ఆపై చదువులు చదివినవారు ఉంటే ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఏపీఓ ఎం.శ్రీనివాసనాయుడు, జేఈ గౌరీకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



ఉపాధి సిబ్బందితో మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ అశోక్ కుమార్

జాబ్‌మేళాకు విశేష స్పందన

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ అధ్యక్షతన జరిగిన ఈ జాబ్‌మేళాలో కాజెంట్, ఇసుజు, టీసీఎస్, డెక్కన్ కెమిలక్స్, ఐసీఐసీఐ బ్యాంక్, కియా మోటార్స్, శ్రీకాళహస్తి పైప్స్ లిమిటెడ్ తదితర కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి 250 మంది యువతీయువకులు పాల్గొన్నారు. అర్హతలు, పరీక్షల ఆధారంగా 100 మంది ఎంపికయ్యారు. వీరికి నియామక పత్రాలను అందజేశారు. తమ కళాశాల నుంచి 45 మంది ఎంపికైనట్టు జేకేసి కో–ఆర్డినేటర్ వై.మణికుమార్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసపాత్రో, రెడ్డి రవికుమార్, రవిశంకర్, డాక్టర్ సూరిబాబు, చలమయ్య, జేకేసి మెంటార్ ఎన్.దామోదర్, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ సురేఖ, అధ్యాపకులు

తోటల పెంపకంపై అవగాహన

శ్రీకాకుళం పాతబస్టాండ్: క్షేత్రస్థాయిలో భూములు ఉన్న జాబుకార్డుదారులకు వ్యక్తిగత తోటల పెంపకంపై ప్రోత్సహించడంతోపాటు వారిలో అవగాహన కల్పించాలని గ్రామీణాభివృద్ధి శాఖ హార్టికల్చర్ విభాగం జాయింట్ కమిషనర్ ఎం.అశోక్‌కుమార్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఉపాధి, వెలుగు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ కేవలం చెరువులు, కాలువలలో పూడికతీత పనులే కాకుండా కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మినీ గోకులాలు, ఫారం పాండ్స్ తదితర వ్యవసాయ అభివృద్ధి పనులు కూడా చేపట్టాలన్నారు. సమావేశంలో డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు, విజిలెన్స్ అధికారి బి.లవరాజు, ఫైనాన్స్ మేనేజర్ స్వరూపరాణి, ఏపీడీలు కె.లోకేష్, శైలజ, ప్లాంటేషన్ మేనేజర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ అశోక్‌కుమార్

జాతీయ పోటీలకు ఆదిత్య ఆర్చరీ విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జాతీయస్థాయి పోటీలకు జిల్లాకు చెందిన ఆదిత్య ఆర్చరీ అకాడమీకి క్రీడాకారులు ఎంపికయ్యారు. పార్వతీపురం మన్యం జిల్లా జోగింపేట గురుకుల పాఠశాల వేదికగా ఇటీవల 67వ ఏపీ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ –14, అండర్ –17 విభాగం బాలబాలికల ఆర్చరీ(విలువిద్య) చాంపియన్‌షిప్–2023 పోటీలు జరిగాయి. అందులో పైడి త్రివేణి, ఆరంగి కళ్యాణ్, గోపిన లక్ష్మీతన్విక, ఓ.మేఘన, కొయ్యాన నీలామనోహర్‌నాయుడు సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరంతా డిసెంబర్ 12,13 తేదీల్లో గుజరాత్‌లో జరగనున్న ఆలిండియా స్కూల్ గేమ్స్ ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ సందర్భంగా బుధవారం వీరిని ఆదిత్య అకాడమీ డైరెక్టర్ చెటికం రాజ్‌కుమార్ అభినందించారు. కార్యక్రమంలో కోచ్‌లు ఏ.మధుసూదనరావు, బి.ఈశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు, అసోసియేషన్ కార్యదర్శి లోపింటి చిట్టిబాబు, బి.వి.రమణ పాల్గొన్నారు.



ఎంపికైన క్రీడాకారులతో రాజ్‌కుమార్, తదితరులు

రాయితీలను సద్వినియోగం చేసుకోండి



చేపపిల్లను చెరువులోకి విడిచి పెడుతున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. సింగుపురం పంచాయతీ పరిధిలోని మామిడివలస చెరువులో ప్రభుత్వం సహకారంతో మత్స్యశాఖ ద్వారా స్వదేశీ సహకార సంఘ సభ్యులకు 40 శాతం రాయితీపై చేప పిల్లలను అందించారు. వీటిని బుధవారం చెరువులో విడిచి పెట్టారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, పార్టీ నాయకులు బగ్గు అప్పారావు, గుండ మోహన్, నక్క శంకర్, కుంచాల అప్పారావు, ఎఫ్‌డీవో గంగాధర్ ఉన్నారు.

పోటీపరీక్షల విద్యార్థులకు స్కాలర్‌షిప్ టెస్ట్



విజేతలతో నిర్వాహకులు

శ్రీకాకుళం అర్బన్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో షైన్ ఇండియా అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత స్కాలర్‌షిప్ టెస్టు నిర్వహించారు. గ్రూప్–1, గ్రూప్–2 నోటిఫికేషన్లు త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజు సహకారంతో సంస్థ టెస్ట్ సిరీస్ కో–ఆర్డినేటర్ బి.సురేష్‌నాయుడు బృందం నేతృత్వంలో పరీక్ష జరిగింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, జూనియర్ అసిస్టెంట్ కె.చిరంజీవి, లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అష్టోత్తర శత దీపాలంకరణ సేవ



దీపాలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నానుబాలవీధిలో విజయగణపతి ఆలయంలో బుధవారం అష్టోత్తర శత దీపాలంకరణ సేవ నిర్వహించారు. అర్చకులు పెంట నగేష్‌శర్మ, పెంట శ్రీధర్ శర్మల ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

9 లోగా అభ్యంతరాల స్వీకరణ

● ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి పద్మావతి

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 309 పోలింగ్ కేంద్రాల్లో సమగ్ర ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని, డిసెంబర్ 9లోగా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 28వ తేదీ వరకు 745 కొత్త ఓట్లు నమోదు చేయడం జరిగిందన్నారు. 607ఓట్లుకు అడ్రాస్, పేరు చేర్పులు, మార్పులు, 1,111 ఓట్లు (మరణాలు, రెండేసి) పక్కా ఆధారాలతో తొలగించామన్నారు. ఈ జాబితా సమగ్రంగా పరిశీలించి సూచనలు తెలియజేయాలని కోరారు. నెల రోజుల్లో కొత్తగా వచ్చిన ఓట్లు 5,630, తొలగించిన ఓట్లు 3,782, సవరణ ఓట్లు 2,763 అని తెలిపారు. గ్రామాల్లో బీఎల్వోలు, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఈ సమగ్ర జాబితా సిద్ధం చేయడం జరిగిందన్నారు. నాలుగు మండలాల తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, దీలిప్ చక్రవర్తి, టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, ఎన్నికల డీటీ జి.కె.శ్రీనివాస్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌డీసీ పద్మావతి

క్షేత్ర పర్యటనలతో విషయ పరిజ్ఞానం

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పొందగలరని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అన్నారు. కళాశాల అర్థశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో డిగ్రీ బీఏ ఫైనలియర్ విద్యార్థినుల విత్తపరమైన క్షేత్ర పర్యటన బుధవారం జరిగింది. సమీపంలోని జీవిత బీమా సంస్థను సందర్శించి పలు అంశాలను గురించి తెలుసుకున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో ఎల్ఐసీ ప్రాధాన్యత, ప్రజలకు ఏవిధమైన ఉపయోగపడుతుందో తదితర అంశాలను ఆయా బ్రాంచ్ మేనేజర్లు లక్ష్మి, సత్యవల్లి, శ్యామలరావు ఇతర అధికారుల నుంచి తెలుసుకున్నారు. అంతకుముందు ఈ క్షేత్రస్థాయి పర్యటనను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు ప్రారంభించారు. కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగ అధిపతి టి.ఆదిలక్ష్మి, డాక్టర్ బి.ప్రభాకర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, పీడీ మోహన్‌రాజ్, చిన్నారావు, రామోజీ పాల్గొన్నారు.



విద్యార్థినులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సంక్షిప్తంగా...

గురజాడ 'సాహితీ చైతన్య కిరణం'

శ్రీకాకుళం అర్బన్: గురజాడ 'తెలుగు సాహిత్య కిరణం' అని తెలుగు రచయితల వేదిక అధ్యక్షుడు ఉత్తరావల్లి నాగేశ్వరరావు అన్నారు. బలగ హడ్కో కాలనీలోని గ్రంథాలయంలో సాహితీ చైతన్య కిరణాలు అధ్యక్షులు భోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం గురజాడ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురజాడ బాల్యవివాహాలు, సతీసహగమనం నిర్మూలనకు తన సాహిత్యం ద్వారా కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం గురజాడ అప్పారావు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెరవే ప్రధాన కార్యదర్శి ఆర్.వి.రమణమూర్తి , చాడ శ్రీనివాస్, దుర్గాప్రసాద్, తంగి ఎర్రమ్మ, గ్రంథాలయ అధికారి పి. ఉగ్రసేను ఉన్నారు.

సంజీవయ్య ట్రస్ట్ నూతన కమిటీ ఏర్పాటు

శ్రీకాకుళం అర్బన్: సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్ (గ్రంథాలయ కమిటీ) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నిక ప్రక్రియ శ్రీకాకుళంలోని సంజీవయ్య మెమోరియల్ పార్కు వద్ద బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడుగా కల్లేపల్లి శివన్నారాయణ, ఉపాధ్యక్షుడుగా డి.గోవింద మల్లిబాబు, ప్రధాన కార్యదర్శులుగా లాయర్ రిషి, నక్క శంకరరావు, కళింగపట్నం అప్పన్న, లాడి రమేష్, కార్యదర్శులుగా గురుగుబెల్లి వెంకటరమణ, అలపాన త్రినాథ్‌రెడ్డి, బి.సంతోష్‌కుమార్, ఎం.మహేష్ ఎన్నికయ్యారు.

రైతుల సంక్షేమమే బ్యాంక్ ఆఫ్ బరోడా ధ్యేయం

శ్రీకాకుళం అర్బన్: రైతుల సంక్షేమమే బ్యాంక్ ఆఫ్ బరోడా ధ్యేయమని ఆ బ్యాంక్ విశాఖ రీజనల్ మేనేజర్ పీఎం పఠాన్ అన్నారు. రైతు పక్షోత్సవాన్ని శ్రీకాకుళంలోని బాపూజీ కళా మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబరు 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ ఈ రైతు పక్షోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రీజియన్‌లో ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకూ రూ.25.64 కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సభ్యులకు రుణ మంజూరు పత్రాలను వ్యవసాయశాఖ జేడీ శ్రీధర్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్, చేతులమీదుగా అందజేశారు. పలువురు రైతులను సత్కరించారు. కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ దీపక్ రాజేంద్ర, ప్రియారిటీ సెక్టార్ ఇన్‌ఛార్జి పి.వెంకటరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎచ్చెర్ల: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్ తెలిపారు. బెజ్జిపురం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎంపీడీఓ సురేష్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ఏపీఎం మాధవీలత, సచివాలయం, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ సేవలు వినియోగించుకోవాలి

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ సేవలను సద్వినియోగించుకోవాలని జి.సిగడాం గ్రామ సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. ఆధార్ కార్డులో ఉన్న లబ్ధిదారులకు ఏవిధమైన తప్పులు ఉంటే వాటిని సరిచేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి తులసీ ప్రసాద్‌సాహు, డిజిటల్ అసిస్టెంట్లు పొగిరి రాము, వైఎస్సార్‌సీపీ నాయకుడు ముద్దాడ గౌరి, సచివాలయం సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ఫ్యాన్స్, ప్లేట్లు వితరణ

రణస్థలం: మండలంలోని కొచ్చెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కె.ఉమామహేశ్వరరావు సమకూర్చిన స్టీల్ ప్లేట్లు, ఫ్యాన్‌ను కొచ్చెర్ల హైస్కూల్ విద్యార్థులకు, రణస్థలంలో విభిన్న ప్రతిభావంతులకు (ప్రత్యేక అవసరాల గల పిల్లలు) ఎంఈఓ త్రినాథరావు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యాబోధనతోపాటు ఇటువంటి సేవలు ఉపాధ్యాయులు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ–2 బి.లావణ్య, సీఆర్పీ శ్రీనివాస్, భవిత కో ఆర్డినేటర్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.